క్లుప్తంగా

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి: పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వినోద్ ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, నాయకులు సూరిబాబు, శంకర్, మల్లయ్య, పలువురు కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్: పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు రూ. 18,02,088 విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

జన్నారం: 18 ఏళ్లునిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని డీఆర్‌డీవో, జన్నారం మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. సమాచారశాఖ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఏఆర్‌ఎస్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. యువత ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. ఫాంనంబర్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. సవరణ కోసం ఫాం నంబర్ 8 ద్వారా పూరించాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ముత్యం సతీశ్, జాబ్స్ మేనేజర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



మాసు అక్షర

మందమర్రిరూరల్: పట్టణంలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన మాసు అక్షర రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై ంది. ఆదిలాబాద్‌లో గత నెల 8న జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభకనబర్చి ఈ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. ఆసిఫాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అక్షర ప్రతిభ కనబర్చాలని తల్లిదండ్రులు మాసు సంతోష్‌కుమార్-సావిత్రి, గ్రామస్తులు ఆకాంక్షించారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

తాండూర్: విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని ఎస్సై కిరణ్‌కుమార్ కొనియాడారు. స్థానిక ఐబీ కేంద్రం వద్ద పోలీసు కళాజాత బృందం ద్వారా ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఓపెన్ హౌజ్ చేశారు. ఆయుధాల వినియోగం, పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జన్నారం: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని ఇందన్‌పల్లి రేంజ్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందన్‌పల్లి రేంజ్ కార్యాలయంలో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గార్డెన్ మొక్కలను కత్తెరతో ఆయనే స్వయంగా కత్తిరించారు. రోడ్డుపై పిచ్చిమొక్కలు తొలగించారు.

నేడు డీసీసీ విస్తృత స్థాయి సమావేశం

మంచిర్యాలటౌన్: బీసీ కులగణన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో శనివారం డీసీసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు అన్ని కుల సంఘాలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులతో నిర్వహించే సమావేశానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరవుతారని పేర్కొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు



వేమనపల్లి: బాణసంచా కాలుస్తున్న చిన్నారులు



మంచిర్యాలలో లక్ష్మీదేవి పూజలో మహిళలు



బెల్లంపల్లి: బజారు ఏరియాలో కాకర వత్తులు కాలుస్తున్న మహిళలు



తాండూర్: మాదారంలో..



మంచిర్యాలలో కాకరవత్తులు కాలుస్తూ..

దీపావళి పర్వదినాన్ని జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వ్యాపార దుకాణాలు, ఇళ్లను అరటి, మామిడి, అరటి ఆకులు, బంతి పూలతో అందంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, ప్రమిదలు వెలిగించి సాయంత్రం లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. చిన్నాపెద్దలు బాణసంచాలు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. శుక్రవారం ఇళ్లల్లో కేదారీశ్వర స్వామి వ్రతాలు నోముకున్నారు. - సాక్షి నెట్‌వర్క్

- చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి భోగికోలను తిప్పుకున్నారు. చీకటిని పారద్రోలి వెలుగును నింపే పండుగ దీపావళి అని, ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, సూర్యనారాయణ, హిమవంత రెడ్డి, బషీర్, సుశీల్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.
- బెల్లంపల్లిలోని ఏఎంసీ ఏరియాలో క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణసంచా కాల్చారు.
- గుడిపేట 13వ పోలీస్ బెటాలియన్‌లో జరిగిన వేడుకల్లో కమాండెంట్ వెంకటరాములు పాల్గొన్నారు.
- మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు శుక్రవారం వ్యాపారులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



బెల్లంపల్లి: క్యాంపు కార్యాలయం వద్ద బాణసంచా కాలుస్తున్న ఎమ్మెల్యే వినోద్



చెన్నూర్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



హైటెక్‌సిటీలో బొమ్మలకొలువు



జైపూర్: కాకరవత్తులు కాలుస్తున్న మహిళలు



వేడుకల్లో మంచిర్యాల కేజీబీవీ విద్యార్థినులు



మందమర్రిరూరల్: లక్ష్మీపూజలో మార్వాడీ దంపతులు



భీమిని: పోలంపల్లిలో..



వ్యాపారులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



కోటపల్లి: దీపాలు వెలిగిస్తున్న యువతులు



కాసిపేట: సోమగూడెంలో..



జన్నారం: కలమడుగులో బాణసంచా కాలుస్తున్న మహిళలు, పిల్లలు



చెన్నూర్‌రూరల్: ఒత్కులపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల పూజలు

రహదారుల నిర్మాణానికి చొరవ

- కలెక్టర్ కుమార్‌దీపక్

దండేపల్లి: మారుమూల గ్రామాలను మండల, జిల్లా కేంద్రానికి అనుసంధానిస్తూ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసిందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రూ.5.80 కోట్లతో చేపట్టే, బీటీ రోడ్లు, వంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి గురువారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణలతోపాటు కల్వర్టులు, వంతెనలు నిర్మించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తానన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధితోపాటు రోడ్లు నిర్మాణాలు చేపడుతామన్నారు. లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేంచంద్, ఆర్‌జీపీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శాఖల అధికారులు పాల్గొన్నారు.



దండేపల్లి: చింతపల్లిలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

అంబులెన్సులు ప్రారంభం

చెన్నూర్: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అంబులెన్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెండు అంబులెన్స్‌లను కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. త్వరలో ఇందిరమ్మ కమిటీలు పూర్తిచేసి అర్హులకు ఇళ్లు అందిస్తామన్నారు. అంతకుముందు ఉదయం ఎమ్మెల్యే పట్టణంలోని వీధుల్లో మార్నింగ్ వాక్ చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్ గిల్డా, డీఎంహెచ్‌వో, వైద్యులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట మండలంలో..

లక్సెట్టిపేట: మండలంలోని కొమ్ముగూడెం, బుచ్చయ్యపల్లె, కొర్విచెల్మ గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. సీఎంజీఎస్ నిధులు రూ.60 లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మహిళా సాధికారతపై అవగాహన

మంచిర్యాలఅర్బన్: స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి జెండర్ స్పెషలిస్టు మౌనిక, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్టు లిప్సిక హజరయ్యారు. మహిళల గురించి ఉమెన్స్ హెల్ప్‌లైన్ నెంబర్ 181 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు సంప్రదించాలన్నారు. మిషన్ వాత్సల్య స్కీం, ప్రధానమంత్రి కౌశల్ యోజనపై క్లుప్తంగా వివరించారు. ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

పాతమంచిర్యాల: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అస్పత్రి ఆవరణలో ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు ఆవిష్కరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలిందర్ అలీఖాన్, ఏఐటీయూసీ నాయకులు రామన్న, మహేశ్, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మార్కెట్ యార్డు ఆవరణలో ఏఐటీయూసీ జెండాను నాయకులు ఎగురవేశారు. నాయకులు రమణారెడ్డి, సత్తన్న, ఐలయ్య పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థలో ప్రాధాన్యత కల్పించాలి

పాతమంచిర్యాల: న్యాయ వ్యవస్థలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో 60 శాతం బీసీల జనాభా ఉంటే బీసీ ఉద్యోగుల శాతం కేవలం రెండు శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. నాయకులు అంకం సతీశ్, బీమ్‌సేన్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మాజీ జెడ్పీటీసీ

లక్సెట్టిపేట: మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ ముత్తె సత్తయ్య శుక్రవారం బీజేపీలో చేరారు. కేంద్ర హోం సహాయక శాఖమంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లోని తన నివాసంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథరావుతో కలిసి సత్తయ్యకు కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు భూమిపూజ

బెల్లంపల్లి: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు ఎమ్మెల్యే గడ్డం వినోద్ భూమి పూజ చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, చైర్ పర్సన్ శ్వేత, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రామకృష్ణాపూర్: అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన పట్టణానికి చెందిన పూర్ణానంద్ కుమార్‌సింగ్ కుటుంబానికి అతని స్నేహితులు స్థానిక సింగరేణి పాఠశాల 1991–92 బ్యాచ్ విద్యార్థులు ఆర్థికసాయాన్ని అందించారు. కుమార్‌సింగ్ కూతురు, కుమారుడు చదువుల కోసం రూ.1.40 లక్షల సాయాన్ని గురువారం అందజేశారు. గురుదాస్, మేజిక్ భాస్కర్ పాల్గొన్నారు.

సర్వే సామగ్రి అందజేత

కాసిపేట: సమగ్ర ఇంటింటా సర్వేకు సంబంధించి సామగ్రిని ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఎంపీవో షేక్ సబ్దర్ అలీ శుక్రవారం ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వారికి డీటీడీవో గంగారాం పలు సూచనలు అందించారు. సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మంచిర్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో నిర్వహించే ఇంటింటా కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఇంటి నంబర్, యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని సూచించారు.

జైపూర్: మండలంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీవో శ్రీపతిబాపు రావుతో కలిసి ఎంపీడీవో సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఎన్యుమరేట్ బ్లాక్(ఈబీ) వారీగా ప్రతి ఇంటికీ సర్వే స్టిక్కర్లను అంటిస్తామని, ప్రతి 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ ఉన్నారు.

భీమారం: మండల కేంద్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. పంచాయతీ అధికారి కృష్ణమూర్తి ఈ సర్వేను పరిశీలించారు.

జన్నారం: పొనకల్ మేజర్ పంచాయతీలో చేపట్టిన సర్వేను డీఆర్‌డీవో కిషన్ పరిశీలించారు. పలు ఇళ్లకు స్టికరింగ్ ద్వారా గుర్తించారు. ఈనెల 1 నుంచి 6వ తేదీ వరకు పొనకల్‌లో స్టికరింగ్ ద్వారా ఎన్ని ఇళ్లు ఉన్నాయో గుర్తించి, తర్వాత ఈనెల 20 వరకు సర్వే నిర్వహించనున్నారు. ఈవో రాహుల్, ఐకేపీ ఏపీఎం బుచ్చయ్య, ఏపీవో రవీందర్, ఈసీ విలాస్ తదితరులు ఉన్నారు.



మంచిర్యాలటౌన్: సర్వేపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

బీసీ కుల గణనసర్వేకు సహకరించాలి

బెల్లంపల్లి: బీసీ కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. బీసీ కుల, గణనపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ మున్సిపాలిటీలోని 2 వార్డులో ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇళ్ల ముందు సర్వే బ్రోచర్‌ను అంటించారు. ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ శ్వేత, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం



దండేపల్లి: మామిడిపల్లి శివారులో నేలవాలిన వరిపైరు



జైపూర్: కిష్టాపూర్‌లో నేలవాలిన వరి పంట

దండేపల్లి: అకాల వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. మండలంలోని తాళ్లపేట, మామిడిపల్లి, ముత్యంపేట, గూడెం తదితర ప్రాంతాల్లో గురువారం కురిసిన వర్షానికి వరిపైరు నేలవాలింది. నష్టపోయిన పంటను శుక్రవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. సుమారు 260 ఎకరాల్లో వరిపైరు నేలవాలినట్లు ప్రాథమిక అంచనా వేశారు.

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి పత్తి తడిసిముద్దయింది. చేతికి వచ్చిన వరి పంట నేలవాలింది.

జైపూర్: మండల కేంద్రంతోపాటు ఇందారం, టేకుమట్ల, షెట్‌పల్లి, కుందారం, కిష్టాపూర్, వేలాల, శివ్వారం గ్రామాల్లో శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. వరి పంట నేలవాలి దెబ్బతినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో 175 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు ఏవో మార్క్‌గ్లాస్టన్ తెలిపారు.

కాసిపేట: మల్కేపల్లి, దేవాపూర్, పెద్దనపల్లి గ్రామాల్లో గురువారం కురిసిన వర్షానికి దెబ్బతిన్న వరి పొలాలను ఏవో ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఏఈవోలు దీప్తి, రమ్య తదితరులు ఉన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి లైటింగ్ సిస్టమ్ ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మందమర్రిరూరల్: పట్టణంలోని రామన్‌కాలనీ సమీపంలో రైల్వేట్రాక్‌పై నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధి ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అనంతరం మాజీ ప్రధాని ఇందిరాగాంధి వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా కాళీమాత పూజ



పూజల్లో పాల్గొన్న భక్తులు

రామకృష్ణాపూర్: మందమర్రి మండలంలోని పాకిస్తాన్ క్యాంప్ కాళినగర్‌లో దీపావళి పండుగ పురస్కరించుకుని కాళీమాత పూజను గురువారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. దీపాలు ముట్టించి హోమం నిర్వహించారు. బెంగాలీలతోపాటు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం



సంబురాల్లో పాల్గొన్న విద్యార్థినులు

బెల్లంపల్లి: గురుకులాలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు దీపావళి సందర్భంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంపుపై నిర్ణయం తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. బెల్లంపల్లి మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులు శుక్రవారం సంబురాలు జరుపుకొన్నారు. ఒకరికొకరు మిఠాయిలు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

'అక్రమ టేలాల ఏర్పాటు'

బెల్లంపల్లి: మున్సిపాలిటీ ప్రధాన రహదారి సింగరేణి కళావేదిక ప్రహరీ ఆనుకుని గురువారం రాత్రి అక్రమంగా టేలాలు ఏర్పడ్డాయి. కొందరు రాత్రి టేలాలు ఏర్పాటు చేసి ఎవరికి అనుమానం రాకుండాపైన గోనె సంచులు కప్పారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో వీధి వ్యాపారుల కోసం మున్సిపల్ అధికారులు షెడ్లు నిర్మించారు. రెండుషెడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన టేలాలను అధికారులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.